

జులై 15, 1939 - జూన్ 9, 2017

# సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహరాజ్ ప్రథమ ఆరాధనోత్సవము

## శనివారం, జూన్ 9, 2018

### శ్రీ సాయి మాస్టర్ నిలయం, గొలగమూడి

శ్రీ పెసల సుబ్బరామయ్య గారు సామాన్య కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుండి దైవభక్తి, పరోపకార బుద్ధితో ఉండేవారు. ఉద్యోగ ప్రారంభంలో సద్గురు ఆచార్య భరద్వాజ మాస్టర్ దర్శన, సహచర్యంలో రెట్టించిన ఉత్సాహంతో ఆత్మోన్నతికి పాటుబడ్డారు. మాస్టారి ఆదేశంపై శ్రీశ్రీశ్రీవెంకయ్యస్వామిని ఆశ్రయించి సచ్ఛిష్యుడిగా ఆ మహనీయుని ఆజ్ఞలను తుచ తప్పక పాటించారు.

శ్రీ వెంకయ్యస్వామి ఇచ్చిన ఆదేశానుసారంగా నూనె, ఉప్పు, పులుపు, కారం లేకుండా దాదాపు 35సం॥లు నియమ పాలనతో జీవించారు. స్వామి ఆజ్ఞ ప్రకారం వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని దాదాపు 28 సం॥లు గొలగమూడి దాటి వెళ్ళలేదు. గొలగమూడిలో స్వామి సేవలోనే ఉంటూ సార్ సాధించిన ఘనత అద్వితీయము.

దాదాపు 35 సం॥లు అవిచ్ఛిన్నంగా సత్సంగాలు చేసారు. శ్రీ వెంకయ్యస్వామి గురించి శ్రీ భరద్వాజ మాస్టర్ గురించి, ఇంకా చాలామంది మహనీయులు గురించి 40కి పైగా ఆధ్యాత్మిక గ్రంథాలు రచించారు. కొన్ని లక్షల పుస్తకాలు ఉచితంగా భక్తులకు అందించి వారిని సన్మార్గములో నడిపించారు. వాటి ద్వారా చాలా మంది భక్తులకు మహనీయుల దర్శన, ఆశీస్సుల భాగ్యం కలిగించారు.

“శ్రమతో సేవ సేవతో కైవల్యం” అని శ్రీ వెంకయ్య స్వామి ఇచ్చిన ఆదేశం ప్రకారం భక్తులకు, సంఘానికి ఉపయోగపడే ఎన్నో కట్టడాలు కట్టారు. మచ్చుకి శ్రీ సాయి మాస్టర్ నిలయం, శ్రీ బ్రహ్మంగారి మఠం పునరుద్ధరణ, శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం, శ్రీ సాయి మాస్టర్ అనాథాశ్రమం, ధ్యాన మందిరాలు. ఈ రీతి ఆదర్శ మానవునిగా, శిష్యునిగా జీవనము సాగిస్తూ సద్గురువుగా రూపు దాల్చి తనను స్వామిని ఆశ్రయించిన ఎందరికో అత్యంత సహజ రీతిలో దివ్య లౌకిక ఆధ్యాత్మిక అనుభవాలను, మార్గ దర్శనాలను సమాధి ముందు, అనంతరం కూడా ప్రసాదిస్తున్నారు. ఇట్టి అద్వితీయ సద్గురు ఆరాధనకు హృదయ పూర్వక ఆహ్వానము.

## శ్రీ సుబ్బరామయ్య మహరాజ్ ఆరాధన కార్యక్రమములు

| | | | |
|---|---|---|---|
| ఉ॥ 5-00 నుండి 6-00 | అభిషేకం | మ॥ 12-30 | భోజనం |
| ఉ॥ 6-00 నుండి 6-30 | ఆరతి | మ॥ 2-00 నుండి మ॥ 3-30 | సత్సంగం |
| ఉ॥ 6-30 నుండి 6-45 | సార్ సత్సంగం | మ॥ 3-30 నుండి సా॥ 5-30 | సార్‌తో కట్టడాల సందర్శనం |
| ఉ॥ 6-45 నుండి 7-30 | సత్సంగం | సా॥ 6-15 నుండి 6-45 | ఆరతి |
| ఉ॥ 7-30 | ఫలహారం | సా॥ 6-45 నుండి రా॥7-00 | సార్ ప్రవచనం |
| ఉ॥ 8-00 నుండి 10-00 | రుద్రాభిషేకం | రా॥ 7-00 నుండి 7-30 | భజన |
| ఉ॥ 10-00 నుండి 10-45 | అలంకరణ | రా॥ 7-30 నుండి 8-30 | సాంస్కృతిక కార్యక్రమం |
| ఉ॥ 10-45 నుండి 11-45 | పూజ | రా॥ 8-30 నుండి 9-00 | భోజనం |
| మ॥ 12-00 నుండి 12-30 | ఆరతి | రా॥ 9-00 నుండి 9-30 | ఆరతి |

కావున తామెల్లరూ ఆరాధనలో పాల్గొని సద్గురు కృపకు పాత్రులు కావాలని ప్రార్థిస్తూ...

ఇట్లు

**శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్**